Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 30] AMARAVATI, WEDNESDAY, 24th JULY, 2019.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 24th July, 2019.

## L. A. BILL No. 30 of 2019

## A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH CHARITABLE AND HINDU RELIGIOUS INSTITUTIONS AND ENDOWMENTS ACT, 1987.

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventieth Year of the Republic of India, as follows:-

1. (1) This Act may be called the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Act, 2019. Short title, extent and commencement.

(2) It shall come into force on such date as the Government may, by notification, appoint.

2. In the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments Act, 1987 (herein after referred to as the Principal Act) in section 15,- Amendment of section 15. Act No.30 of 1987.

(i) in sub-section(l), in clauses (i),(ii),(iii) and (iv), after the word "persons" and before the expression " ; " at the end, the following shall be inserted, namely,-

"at its pleasure except for founder family member and ex-officio members"

(ii) in sub-section(2), after the words "Seven persons" and "five persons", the following shall be inserted, namely,-

"at its pleasure except for founder family member and ex-officio members"

Amendment of section 17.

3. In section 17 of the Principal Act,-

(i) in sub-section (2), for proviso, the following shall be substituted, namely,-

"Provided that the Government may for good and sufficient reason in public interest remove a Trustee from office before the expiry of the two year term"

(ii) for sub-section (5) and its proviso there under, the following shall be substituted, namely,-

"(5) In every Board of Trustees, there shall be 50 percent reservation out of the total number of nominated members (after excluding the ex-officio members) to the candidates belonging to SC, ST and BC communities.

Provided further that, out of the total nominated members (after excluding the ex-officio members) 50 percent of members shall be women."

Amendment of section 96

4. In section 96 of the Principal Act, in sub section (1),-

(a) after clause (i-a), the following clause shall be inserted, namely,-

"(i-b) the Chairman, Tirupathi Urban Development Authority constituted under the Andhra Pradesh Urban Areas (Development) Act, 1975 (Act 1 of 1975) shall be a member Ex-officio;"

(b) after second proviso, the following new proviso shall be added, namely,-

"provided also that the members mentioned at clauses (iv), (v) and (vi) shall hold office during the pleasure of the Government.".

Amendment of section 99.

5. In section 99 of the Principal Act, after the words " two years " the following words shall be inserted, namely,-

"Subject to the pleasure of the Government".

Amendment of section 135.

6. In section 135 of the Principal Act, the following proviso shall be added, namely,-

"Provided that the Board may be superseded by the Government for the reason to be recorded in writing in public interest.".

## STATEMENT OF OBJECTS AND REASONS

The administration of institutions and endowments in the State of Andhra Pradesh is governed by the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments Act, 1987 (Act No. 30 of 1987).

According to section 15 of the said Act, to appointment of Board of Trustees in respect of a Charitable or Religious Institution or Endowment by the authority basing on income range of the respective Institution and Endowment.

Section 17 of the said Act, provides the procedure for making appointments of Trustees and their term.

Section 96 of the said Act, provides for constitution of Board by the Government for the Tirumala Tirupathi Devasthanams.

Section 99 of the said Act, stipulates the term of office of Chairman and members of the Board or Committee, other than Ex-officio members.

Section 135 of the said Act, deals with the procedure for dissolution of the Board of Trustee by the Government.

At present in the State of Andhra Pradesh, there are about 22,000 institutions and Endowments which are published under section 6 of the said Act.

The Government is of the view that the provisions of the Act need to be amended to meet situations wherein the government could intervene in instances where the conduct of the board of trustees is repugnant to public interest and also restate the position that the continuance in office of such nominated members of the Board abide by the norms of pleasure of the Government, the contours of such expression having been judicially pronounced upon. The term public interest also has been interpreted by the Hon'ble Supreme Court as meaning an expression with a definite concept and checks and balances guiding the exercise of such power are also incorporated in the amending act, such as the duty to record reasons.

Further, for better coordination between Tirupathi Urban Development Authority and Tirumala Tirupathi Devasthanams in developmental activities and to facilitate pilgrims of Tirumala, the Government desires to include the Chairman, TUDA as Ex-officio member of Tirumala Tirupathi Devasthanams Board.

Accordingly, Government have decided to amend the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments Act, 1987 (Act No. 30 of 1987), suitably.

The Bill seeks to give effect to the above decisions.

**VELAMPALLI SRINIVASA RAO,**
MINISTER FOR ENDOWMENTS.

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clause 1(2) of the Bill authorizes the Government to issue notification in respect of the matters specified therein and generally to carry out the purposes of the Act.

As such the notification issued, which is intended to cover matters mostly of procedural in nature is to be laid on the table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provisions of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

**VELAMPALLI SRINIVASA RAO,**
MINISTER FOR ENDOWMENTS.

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.

The Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2019, after it is passed by the Legislature of the State, may be submitted to the Governor for his assent under Article 200 of the Constitution of India.

**VELAMPALLI SRINIVASA RAO,**
MINISTER FOR ENDOWMENTS.

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature (I/C).

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో

## 2019, జూలై 24వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2019లోని 30వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల చట్టము, 1987ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బైయవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల (సవరణ) చట్టము, 2019 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, ప్రభుత్వము అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

15వ పరిచ్ఛేదమునకు సవరణ. 1987లోని 30వ చట్టము.

2. ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల చట్టము, 1987 (ఇందు ఇటు పిమ్మట ప్రధాన చట్టమని పేర్కొనబడు)లోని 15వ పరిచ్ఛేదములో,-

(i) ఉపపరిచ్ఛేదము (1)లోని ఖండములు (i) (ii) (iii) మరియు (iv)లలో "వ్యక్తులు" అను పదము తరువాత మరియు చివరిలో";" పదబంధము ముందు ఈ క్రింది దానిని చొప్పించవలెను, అదేదనగా,-

"వ్యవస్థాపకుని కుటుంబ సభ్యుడు మరియు పదవి రీత్యా సభ్యులు తప్ప దాని అభీష్టానుసారముగా"

(ii) ఉపపరిచ్ఛేదము (2)లో "ఏడుగురు వ్యక్తులు" మరియు "ఐదుగురు వ్యక్తులు" అను పదముల తరువాత ఈ క్రింది దానిని చొప్పించవలెను అదేదనగా,-

"వ్యవస్థాపకుని కుటుంబ సభ్యుడు మరియు పదవి రీత్యా సభ్యులు తప్ప దాని అభీష్టానుసారముగా".

17వ పరిచ్ఛేదమునకు సవరణ.

3. ప్రధాన చట్టపు 17వ పరిచ్ఛేదములో,-

(i) ఉపపరిచ్ఛేదము (2)లోని వినాయింపుకు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"అయితే ప్రభుత్వము సముచితమైన మరియు తగిన కారణము చేత ప్రజాహితము దృష్ట్యా రెండు సంవత్సరముల కాలావధి ముగియుటకు ముందుగానే ఒక ట్రస్టీని పదవి నుండి తొలగించవచ్చును"

(ii) ఉపపరిచ్ఛేదము (5)లోని వినాయింపుకు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"(5) ప్రతి ఒక ట్రస్టీల బోర్డులో కనీసం ఒక మహిళా సభ్యురాలు ఉండవలెను మరియు ఎస్‌సి, ఎస్‌టి మరియు బిసిలకు చెందిన అభ్యర్థులకు పదవిరీత్యా సభ్యులను మినహాయించిన తరువాత మొత్తం సభ్యుల సంఖ్య నుండి 50 శాతం రిజర్వేషను ఉండవలెను:

అయితే, ఎస్‌సి, ఎస్‌టి లేదా బిసిలకు ప్రాతినిధ్యం వహించుటకు నియమించిన ఎవరేని వ్యక్తి మహిళ అయినపుడు ఒక మహిళా సభ్యురాలిని నియమించే అవసరం ఉండదు."

96వ పరిచ్ఛేదమునకు సవరణ.

4. ప్రధాన చట్టపు 96వ పరిచ్ఛేదములోని ఉప-పరిచ్ఛేదము (1)లో,-

(ఎ) ఖండము (i-ఎ) తరువాత ఈ క్రింది ఖండమును చొప్పించవలెను, అదేదనగా,-

"(i-బి)ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంతముల (అభివృద్ధి) చట్టము, 1975 (1975లో 1వ చట్టము) క్రింద ఏర్పాటు చేయబడిన తిరుపతి పట్టణాభివృద్ధి ప్రాధికార సంస్థ ఛైర్మన్, పదవిరీత్యా సభ్యుడుగా ఉండవలెను;"

(బి) రెండవ వినాయింపు తరువాత ఈ క్రింది క్రొత్త వినాయింపును చేర్చవలెను. అదేదనగా,-

"అయితే కూడా ఖండములు (iv), (v) మరియు (vi) క్రింద పేర్కొనబడిన సభ్యులు ప్రభుత్వ అభీష్ట కాలావధిలో పదవిలో ఉండవలెను.".

99వ పరిచ్ఛేదమునకు సవరణ.

5. ప్రధాన చట్టపు 99వ పరిచ్ఛేదములో "రెండు సంవత్సరములు" అను పదముల తరువాత ఈ క్రింది పదములను చొప్పించవలెను, అవేవనగా,-

"ప్రభుత్వ అభీష్టమునకు లోబడి.".

135వ పరిచ్ఛేదమునకు సవరణ.

6. ప్రధాన చట్టపు 135వ పరిచ్ఛేదములో ఈ క్రింది వినాయింపును చేర్చవలెను, అదేదనగా,-

"అయితే ప్రజాహితము దృష్ట్యా వ్రాతపూర్వకముగా రికార్డు చేయబడిన కారణము చేత ప్రభుత్వము బోర్డును రద్దు చేయవచ్చును.".

## ఉద్దేశాలు - కారణాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సంస్థలు మరియు ఎండోమెంట్ల పరిపాలన ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూ మత సంస్థల మరియు ఎండోమెంట్ల చట్టము, 1987 (1987లో 30వ చట్టము) నియంత్రణ క్రింద జరుగుతుంది.

సదరు చట్టములోని 15వ పరిచ్ఛేదము ప్రకారము, ధార్మిక లేదా మతసంస్థ లేదా ఎండోమెంటుకు సంబంధించి ట్రస్టీల బోర్డు నియామకమును సంబంధిత సంస్థ మరియు ఎండోమెంటు ఆదాయ పరిధిపై ఆధారపడి ప్రాధికార సంస్థచే చేపట్టడం జరుగుతుంది.

సదరు చట్టములోని 17వ పరిచ్ఛేదము, ట్రస్టీల నియామకము చేయుట మరియు వాటి కాలావధి కొరకైన కార్యవిధానమును నిబంధిస్తుంది.

సదరు చట్టములోని 96వ పరిచ్ఛేదము, తిరుమల తిరుపతి దేవస్థానముల కొరకు ప్రభుత్వముచే బోర్డును ఏర్పాటు చేయుటకు నిబంధిస్తుంది.

సదరు చట్టములోని 99వ పరిచ్ఛేదము, పదవిరీత్యా సభ్యులుకానట్టి బోర్డు లేదా కమిటీ చైర్మన్ మరియు సభ్యుల పదవీ కాలమును స్పష్టముగా నిర్ణయిస్తుంది.

సదరు చట్టములోని 135వ పరిచ్ఛేదము, ప్రభుత్వము ట్రస్టీల బోర్డును రద్దు చేయుటకొరకైన కార్యవిధానమును తెలియజేస్తుంది.

ప్రస్తుతము ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో దాదాపు 22,000 సంస్థలు మరియు ఎండోమెంట్లు ఉన్నాయి. సదరు చట్టములోని 6వ పరిచ్ఛేదము క్రింద వాటిని ప్రచురించడమయినది.

ట్రస్టీల బోర్డు నడవడి ప్రజాహితమునకు ప్రతికూలముగా ఉన్నపుడు, మరియు ప్రభుత్వ అభీష్ట విధివిధానాలకు కట్టుబడి అట్టి నామనిర్దేశము చేయబడిన బోర్డు సభ్యులు పదవిలో కొనసాగవలెనని, అట్టి అభిప్రాయ పరిధులను న్యాయపరంగా ప్రకటించబడినదన్న పరిస్థితిని తిరిగి తెలియజేయవలసి ఉన్న సందర్భాలలో ప్రభుత్వము జోక్యం చేసుకొనవలసిన పరిస్థితులు ఏర్పడినపుడు చట్టములోని నిబంధనలను సవరించవలసిన అవసరమున్నదని ప్రభుత్వం భావించినది. ప్రజాహితము అను పదమునకు అర్థము ఒక స్పష్టమైన భావనతో గల అభిప్రాయము అని కూడా సర్వోన్నత న్యాయస్థానము వివరణ ఇచ్చినది మరియు అట్టి అధికారమును వినియోగించుటను నిర్దేశించు కారణములను రికార్డు చేయు విధి వంటి అదుపులూ అన్వయాలను కూడా సవరణ చేయుచున్న చట్టములో పొందుపరచడమైనది.

అంతేకాకుండా ఇంకనూ, తిరుమలలో అభివృద్ధి కార్యకలాపములను చేపట్టుటకు మరియు యాత్రికులకు సదుపాయములను కల్పించడానికి గాను తిరుపతి పట్టణాభివృద్ధి ప్రాధికార సంస్థ మరియు తిరుమల తిరుపతి దేవస్థానముల మధ్య మెరుగైన సమన్వయం ఉండుట కొరకై తిరుమల తిరుపతి దేవస్థానముల బోర్డులో తుడా చైర్మన్‌ను పదవి రీత్యా సభ్యునిగా చేర్చాలని ప్రభుత్వం వాంఛించుచున్నది.

ఆ ప్రకారముగా ప్రభుత్వము, ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూ మత సంస్థల మరియు ఎండోమెంట్ల చట్టము, 1987 (1987లోని 30వ చట్టము)ను తగు రీతిగా సవరించాలని నిర్ణయించినది.

ఈ బిల్లు పై నిర్ణయాలను అమలు పరచడానికి ఉద్దేశిస్తున్నది.

వెలంపల్లి శ్రీనివాసరావు,
దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణము గురించి వివరణ

బిల్లులోని ఖండము 1(2) వాటిలో నిర్దిష్టపరచిన విషయాలకు మరియు సాధారణముగా ఈ చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు సంబంధించి అధిసూచన జారీ చేయుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమిచ్చుచున్నది.

అట్లు జారీ చేయబడిన అధిసూచనలు చాలావరకు ప్రక్రియాపరమైన స్వభావము గల విషయములకై ఉద్దేశింపబడినవి. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున వుంచవలెను మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకు లోనై వుంటాయి.

కనుక ప్రదత్త శాసన నిర్మాణమునకు సంబంధించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశింపబడినవి.

వెలంపల్లి శ్రీనివాసరావు,
దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల (సవరణ) బిల్లు, 2019ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

వెలంపల్లి శ్రీనివాసరావు,
దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి.

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి (ఐ/సి).

Printed by the Commissioner of Printing, at A.P. Legislative Assembly Printing Press, Amaravati.